క్లుప్తంగా

మరోసారి వైఎస్సార్‌సీపీ జెండా ఎగరేద్దాం




నాదెండ్ల: చిలకలూరిపేట నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ జెండా ఎగిరేలా ప్రతి కార్యకర్త, నాయకుడు సైనికుల్లా పనిచేయాలని మండల పార్టీ అధ్యక్షుడు మద్దూరి కోటిరెడ్డి చెప్పారు. మండలంలోని తూబాడు గ్రామంలో వైఎస్సార్ సీపీ మండల కమిటీ సమావేశం నిర్వహించారు. సమావేశానికి ఎమ్మెల్యే అభ్యర్థి కావటి శివనాగ మనోహర్‌నాయుడు ప్రతినిధులు, ఎంపీ అభ్యర్థి అనిల్‌కుమార్‌యాదవ్ ప్రతినిధులతో పాటూ మండల జెడ్పీటీసీ కాట్రగడ్డ మస్తాన్‌రావు, ఎంపీపీ తలతోటి రాణి, సర్పంచ్ గోళ్లమూడి కాశయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో గ్రామాల్లో నాయకులతో సమన్వయం చేసుకుని ఇరువురి గెలుపునకు కృషి చేద్దామన్నారు. మండల కమిటీని ఏర్పాటు చేసుకుని ప్రతి గ్రామంలో పర్యటించి సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించే దిశగా పనిచేయాలన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి విడుదల చేసిన మేనిఫెస్టోను ప్రతి గడపకు చేరే విధంగా, అందులోని అంశాలను క్షుణ్ణంగా ప్రజలకు అర్థమయ్యేలా ప్రచారం చేయాలన్నారు. సీఎం జగన్ మాటిస్తే తప్పడని ప్రజల్లో నాటుకుపోయిందని, ఆయనపై ప్రజల్లో నమ్మ కం ఉందన్నారు. గత ప్రభుత్వంలో చంద్రబాబునాయుడు ఇచ్చిన 600 హామీల్లో ఏ ఒక్కటీ నెరవేర్చకపోగా, జన్మభూమి కమిటీల పేరుతో ప్రజలను, పెన్షన్‌దారులను నానా ఇబ్బందుల కు గురిచేసినట్లు వివరించారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వలంటీర్లు, సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలందిస్తూ అవి నీతి రహిత పాలన అందిస్తున్నదన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రతినిధి కావటి విక్రమనాయుడు, ఎంపీ ప్రతినిధి అనిల్‌బాబు, స్థానిక నాయకులు బైరా కృష్ణ, హనిమిరెడ్డి, మార్కెట్‌యార్డు ఛైర్మన్ గొంటు శ్రీనివాసరెడ్డి, సొసైటీ ఛైర్మన్లు మంగు ఏడుకొండలు, కురుకుంట్ల వెంకటరెడ్డి, మాజీ ఎంపీపీ కంజుల వీరారెడ్డి, జేసీఎస్ కన్వీనర్‌అల్లడి రవికుమార్, సాంబిరెడ్డి, శివనాగేశ్వరరావు, సింగారెడ్డి కోటిరెడ్డి, గద్దె కోటయ్య, ఉడతా వెంకటేశ్వరరావు, పత్తి వెంకట్, గుర్రం ఉపేంద్ర, గొర్రె శివ, పెరుమాళ్ళపల్లి వెంకటేశ్వర్లు, బత్తుల సీతారామిరెడ్డి, లూర్దురెడ్డి, టీజే రత్తయ్య పాల్గొన్నారు.

ప్రశాంతంగా పాలిసెట్ ప్రవేశపరీక్ష



నాదెండ్ల: చిలకలూరిపేట పరిసరాల్లో శనివారం ఆరు కేంద్రాల్లో పాలిసెట్ 2024 ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా జరిగింది. ఉదయం 11 గంటల నుండి ఒంటి గంట వరకూ పరీక్ష జరగ్గా విద్యార్థులు 9.45 గంటలకే పరీక్షా కేంద్రంలోని అనుమతించారు. గణపవరం సీఆర్ కళాశాల, శారదా జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల, సెయింట్ ఛార్లెస్, జీఆర్‌జూనియర్‌కళాశాల, మోడరన్ గ్రీన్ వ్యాలీ కేంద్రాల్లో 2,049 విద్యార్థులకు గాను 1732 మంది హాజరయ్యారు. విద్యార్థులను హాల్‌టిక్కెట్లు పరిశీలించి పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించారు. ఒక్క నిమిషం వర్తింప చేస్తూ 11 గంటల తర్వాత పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించలేదు. సెంటర్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎం డేవిడ్‌రాజు, అబ్జర్వర్ మహమ్మద్, పల్నాడు జిల్లా కోఆర్డినేటర్‌గా రమాదేవి, జిల్లా పరిశీలకులుగా ప్రభాకర్ వ్యవహరించారు.

జొన్నలగడ్డ చెరువుకు నూతనశోభ



నరసరావుపేట రూరల్: మండలంలోని జొన్నలగడ్డ రక్షిత మంచినీటి చెరువు నూతన శోభను సంతరించుకుంది. గత కొన్ని దశాబ్దాలుగా నిరుపయోగంగా ఉన్న చెరువుకు మరమ్మతులను యంత్రాంగం పూర్తి చేసింది. పూడిక తీయడంతో పాటు పిచ్చిమొక్కలను తొలగించారు. చెరువు కట్టలను గ్రావెల్‌తో పటిష్టపరిచారు. మార్నింగ్ వాకింగ్ చేసే వారికి కూడా ఉపయోగపడే విధంగా కట్టలను సిద్ధం చేశారు. ఫిల్టర్ బెడ్‌లను ఇసుకతో నింపారు. మరమ్మతులకు గురైన మోటర్లను వినియోగంలోకి తీసుకువచ్చారు. దాదాపు నాలుగు ఎకరాల విస్తీర్ణంలోని చెరువును ప్రస్తుతం సాగర్‌నీటితో నింపుతున్నారు. దాదాపు చెరువు సామర్థ్యం మేరకు నీటితో నిండి కళకళలాడుతుంది. వేసవిలో కూడా గ్రామంలో రెండు పూటల నీటిని సరఫరాచేసే విధంగా చర్యలు తీసుకుంటున్నారు. మండల పరిషత్ గ్రాంట్‌తో పా టు, పంచాయితీ నిధులు దాదాపు రూ.11 లక్షల వ్యయంతో మరమ్మతు పూర్తిచేశారు. గ్రామ సర్పంచ్ కుందా చిన్నా, మాజీ సర్పంచ్ దొండెటి అప్పిరెడ్డి ఆధ్వర్యంలో పనులు నిర్వహించారు. భూగర్భ జలాలు తగ్గి నీటి కోసం అవస్థలు పడుతున్న సమయంలో తాగునీటిని ఉదయం, సాయంత్రం పుష్కలంగా అందించడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తంచేస్తున్నారు.

జగన్ చెప్పిందే చేస్తారు



మూడేళ్లుగా వృద్ధాప్య పింఛను తీసుకుంటున్నా. పెన్షన్ పొందిన నాటి నుంచి వలంటీర్లు ప్రతి నెలా ఒకటో తేదీన ఇంటికి వచ్చి తలుపు తట్టి పెన్షన్ సొమ్ము చేతిలో పెట్టేవారు. గత ఎన్నికల సమయంలో పింఛను సొమ్ము రూ.3 వేలు చేస్తానని అమలు చేసి చూపారు. గత ప్రభుత్వంలో పింఛనుదారుల అవస్థలు చెప్పనక్కర్లేదు. పంచాయతీ కార్యాలయాల వద్ద పడిగాపులు కాసి నానా అవస్థలు పడ్డారు.

–మాబుసుభాని,
వృద్ధాప్య పింఛనుదారుడు, తూబాడు.

వడ్డీలేని రుణం సంతోషకరం



ముఖ్యమంత్రి జగనన్న మహిళాభ్యున్నతికి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను డ్వాక్రా మహిళలకు నాలుగు విడతల్లో రుణమాఫీ చేస్తానని చెప్పి అమలు చేశారు. ప్రస్తుత మ్యానిఫెస్టోలో రూ.3 లక్షల వరకూ సున్నావడ్డీకే మంజూరు చేస్తానని హామీనిచ్చారు. ఇది సంతోషకరమైన విషయం. మాటిస్తే తప్పని జగనన్నకే మా ఓటు.

–నర్రా పద్మ,
డ్వాక్రా మహిళ, నాదెండ్ల.

నిజంగా రైతుకు భరోసానే



జగనన్న ముఖ్యమంత్రి అయ్యాక రైతు భరోసా క్రింద ప్రతి ఏడాది రూ.13,500లు ఐదేళ్లపాటూ అందజేశారు. ప్రస్తుత మ్యానిఫెస్టోలో దీన్ని రూ.15 వేల వరకూ పెంచుతూ హామీనిచ్చారు. జగనన్న మాటిస్తే తప్పరు. గత టీడీపీ ప్రభుత్వంలో రైతులకు రుణమాఫీ చేస్తానన్న చంద్రబాబు ఎన్నో ఆంక్షలు విధించి కొందరు రైతులకు.. మూడు విడతలు మాత్రమే చేయగలిగారు. బాబు హామీలిస్తారు గానీ నెరవేర్చరు. ఆయన్ను అస్సలు నమ్మలేం.

–ఉయ్యూరు చిన్నపరెడ్డి,
రైతు, తూబాడు.

విశ్వసనీయతకు ప్రతీక మేనిఫెస్టో



ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శనివారం ప్రకటించిన నవరత్నాలు మేనిఫెస్టో 2.0 విద్య, వైద్య, సాగు రంగాల వృద్ధికి దోహదపడేలా ఎంతో బాగుంది. ప్రస్తుతం అమలవుతున్న వాటిలో కొన్ని కొనసాగించడం, మరికొన్ని పథకాలు పెంచడం సీఎం జగన్ నిజాయితీకి అద్దం పడుతుంది. అమలు చేయడం సాధ్యమయ్యే అంశాల్నే పార్టీ విశ్వసనీయతే ప్రతీకలా ఉంది. సంక్షేమ వెలుగు దివిటీలా పేదరిక నిర్మూలన దిక్సూచిలా ఉంది.

బసెల మాధవీ, చెంఘీజ్‌ఖాన్‌పేట

మీ బిడ్డగా ఆశీర్వదించండి

- ఈ ప్రాంతానికి మంచి చేస్తా
- పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు ఇచ్చిన ఘనత జగన్‌దే
- ప్రైవేటు స్కూల్స్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలల రూపు రేఖలు మారాయి
- టీడీపీకి ఎంపీ అభ్యర్థులు లేక తమ పార్టీ నుంచి వలస అభ్యర్థికి టికెట్టు ఇవ్వడం సమంజసమా?



ప్రచారంలో మాట్లాడుతున్న ఎంపీ అభ్యర్థి అనిల్‌కుమార్ యాదవ్, పక్కన ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు



ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లా బ్రహ్మనాయుడు

బొల్లాపల్లి : ఈ ప్రాంతానికి మంచి చేయాలని ఉద్దేశంతో జగనన్న నన్ను పంపించారని, మంచి మనసుతో మనస్ఫూర్తిగా ఆశీర్వదించండి మీ బిడ్డగా ఒక్కసారి దీవించండని వైఎస్సార్ సీపీ ఎంపీ అభ్యర్థి పి.అనిల్‌కుమార్‌యాదవ్ అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో సార్వత్రిక ఎన్నికలను పురస్కరించుకొని ప్రచార యాత్ర శనివారం నిర్వహించారు. తొలుత నెహ్రూనగర్‌తండా నుంచి ప్రచార కార్యక్రమం ప్రారంభించి కనుమలచెరువు, మూడుతూముల తండా, ఘాటితండా, సోమ్లవాగుతండా, ఎనిమీద తండా, పలుకూరు తండా, రామాపురం, పలుకూరు తదితర గ్రామాల్లో ప్రచారయాత్ర జోరు గా సాగింది. ఆయా గ్రామాల్లో మహిళలు హారతులు అద్దారు. జేజేలు పలుకుతూ బ్రహ్మరథం పట్టారు. అనంతరం ప్రజలనుద్దేశించి ఎంపీ అభ్యర్థి మాట్లాడుతూ నెల్లూరు నుంచి బీసీ బిడ్డగా ఈ ప్రాంతంలో పోటీ చేస్తున్నాను, గెలిపించే బాధ్యత మీదే అని అన్నారు. గతంలో నెల్లూరు వాసులు నరసరావుపేట లోక్‌సభ నుంచి ఇరువురు పోటీ చేసి గెలుపొందారని, మరోసారి నాకు అవకాశం ఇవ్వండని అభ్యర్థించారు. ఈ ప్రాంతంలో ఆది నుంచి ఉన్న తాగునీటి సమస్య పరిష్కారం చూపుతున్నామన్నారు. వరికపూడిశెల ఎత్తిపోతల పథకం నిర్మా ణంతో బొల్లాపల్లి మండలంలో 30 వేల ఎకరాల సాగునీరు అందడంతో పాటు తాగునీరు లభించే విధంగా నిర్మాణం పూర్తి చేస్తామన్నారు. ఈ ప్రభుత్వ హయాంలో పేదల బిడ్డల బాగోగులకు జగనన్న నాడు–నేడులో పాఠశాలలు తీర్చిదిద్దడంతో పేదల బిడ్డల చదువు ఆంగ్లమీడియంలో సాగేవిధంగా అమలు చేశారని గుర్తు చేశారు.

2014లో ఆ ప్రభుత్వ హయాంలో మీరేమి లబ్ధి పొందారో మీకు తెలుసు, 2019 జగనన్న ప్రభుత్వంలో పార్టీలకతీతంగా పథకాలు అందించారన్నారు. తెలుగుదేశం పార్టీ నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న జీవీ ఆంజనేయులు తప్పుడు ప్రచారం మానుకోవాలన్నారు. వైఎస్సార్ సీపీ నుంచి వలస తీసుకొని మీ పార్టీలో ఎంపీ సీటు ఇవ్వచ్చు, అదే నెల్లూరు నుంచి బీసీ బిడ్డగా ఈ ప్రాంతంలో పోటీ చేయడం తప్పా, అదే మాదిరి చిత్తూరుకు చెందిన లోకేష్ మంగళగిరిలో పోటీ చేయవచ్చా, అదే నేనొక బీసీ బిడ్డగా నరసరావుపేట పార్లమెంటులో పోటీ చేయకూడదా,ఇదెక్కడి న్యాయమండి మీకొక న్యాయం, మాకొక న్యాయమా అని ప్రశ్నించారు. ఎంపీ అభ్యర్థిగా నామినేషన దాఖలు చేస్తున్న ప్రాంతానికి నీ సొంత గ్రామం నుంచి ఒక బీసీ బిడ్డ జెండా పట్టుకొని బయలుదేరితే అతిదారుణంగా ఆబిడ్డపై దాడి చేయడం హేయమైన చర్య అని విమర్శించారు. 2024 జూన్ తరువాత గ్రామాల్లో అలజడులు లేకుండా ప్రతిఒక్కరూ కలిసి మెలసి ఉండేలా చూస్తానన్నారు. ఎమ్మెల్యేబ్రహ్మ నాయుడు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు ఐదేళ్లల్లో వాలంటీర్ల ద్వారా ఇంటింటికీ చేరాయన్నారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మారాయని, విద్య, వైద్యానికి ప్రాధాన్యత ఇచ్చిన ముఖ్యమంత్రి ఎవరని ప్రశ్నిస్తే జగన్‌మోహన్‌రెడ్డి అని దీటుగా సమాధానం చెప్పవచ్చన్నారు.



అనిల్‌కుమార్ యాదవ్, బొల్లా బ్రహ్మనాయుడులకు ఘనస్వాగతం పలుకుతున్న గ్రామస్తులు



అభ్యర్థులకు పార్టీ జెండాలతో స్వాగతం పలుకుతున్న అభిమానులు, గ్రామస్తులు

ఆర్‌ఎంపీ, పీఎంపీల అభ్యున్నతికి కృషి



చిలకలూరిపేట: ఆర్‌ఎంపీ, పీఎంపీ వైద్యుల అభ్యున్నతికి కృషి చేస్తానని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కావటి శివనాగ మనోహర్ నాయుడు చెప్పారు. పట్టణంలోని శ్రీ కన్వెన్షన్ హాలులో ఏపీ ఆర్‌ఎంపీ, పీఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ చిలకలూరిపేట శాఖ ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం శనివారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న కావటి మనోహర్ నాయుడు మాట్లాడుతూ నిరుపేదలకు ఆర్‌ఎంపీలు అందించే సేవలు ఎంతో విలువైనవని కొనియాడారు. ఆర్‌ఎంపీల సంక్షేమానికి అవసరమైన చర్యలు ప్రభుత్వం చేపట్టేలా కృషి చేస్తానని వెల్లడించారు. గతంలో డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో ఆర్‌ఎంపీ, పీఎంపీలకు శిక్షణ ఏర్పాటు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. తన వంతు సహకారం పూర్తి స్థాయిలో అందజేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో గుంటూరు జిల్లా డాక్టర్స్‌సెల్ అధ్యక్షుడు డాక్టర్ వై షేక్, అసోసియేషన్ సభ్యులు నాగేశ్వరరావు, రవీంద్ర, ప్రసన్న, మాధవ్, రాజారత్నం, శ్రీనివాసరావు, రాము, వెంకట్, ఎస్‌కే బాజీ, ఎ నాగేశ్వరరావు, అల్లడి ఆదిబాబు, ఎస్‌కె జాన్, తిరుపతిరావు, రాజు, కోటేశ్వరరావు, సునీత, సుధా తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ ప్రభుత్వానికి ఓటు వేయండి



గంటావారిపాలెంలో ప్రచారంలో పాల్గొన్న వైఎస్సార్ సీపీ పార్టీ నాయకులు



ప్రచారం చేస్తున్న వైఎస్సార్ సీపీ యువనాయకులు బొల్లా గిరిబాబు

శావల్యాపురం: రానున్న సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు, ఎంపీ అభ్యర్థి డాక్టరు పాలుబోయిన అనిల్‌కుమార్ గెలుపును కాంక్షిస్తూ మండలంలోని గంటావారిపాలెం గ్రామంలో ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు కుటుంబ సభ్యులు విస్తృత స్థాయిలో ప్రచారం శనివారం నిర్వహించారు. నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి పనులు సంక్షేమ పథకాలను కరపత్రాల రూపంలో అందజేశారు. ఇరువురినీ అఖండ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బీర్నేడి రత్నగిరి, ఎంపీపీ ముండ్లమూరి సుహాసిని అనిల్ కుమార్, ఈపూరు మార్కెట్ యార్డు చైర్మన్ చుండూరి వెంకటేశ్వర్లు, సొసైటీ చైర్మన్ నాగులపాటి చెన్నయ్య, బొల్లా స్వప్న, మణికుమారి, గంగాధర్, మండల బీసీ నాయకులు మాజీ జెడ్పీటీసీ సభ్యులు స్వర్ణాల వెంకట్రావు, తూమాటి కబ్బారావు, ముండ్రు రాఘవరావు, టి.రాఘవేంద్రరావు, తెలంబ్రోలు రవికుమార్, వడ్రాణం నాగేశ్వరరావు, పుట్టా లక్ష్మీనారాయణ, గట్టుపల్లి వీరాస్వామి, అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అభివృద్ధికే నాన్న ప్రాధాన్యమిచ్చారు..

ఈపూరు: వినుకొండ నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడుకు ఓటు వేసి మరోసారి గెలిపించాలని వైఎస్సార్ సీపీ యువనాయకులు బొల్లా గిరిబాబు తెలిపారు. మండలంలోని కొచ్చర్ల గ్రామంలో శనివారం సార్వత్రిక ఎన్నికల ప్రచారాన్ని ఆయన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ద్వారా వినుకొండ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని వివరించారు. మే 13వ తేదీన జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎంపీగా అనిల్‌కుమార్ యాదవ్‌ను, ఎమ్మెల్యేగా బొల్లా బ్రహ్మనాయుడును గెలిపించాలని కోరారు. అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలన్నా జగన్‌మోహన్‌రెడ్డి మరలా ముఖ్యమంత్రి కావాలన్నారు. కార్యక్రమంలో మండల, గ్రామస్థాయి నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

ముస్లింలకు అండ..వైఎస్సార్ సీపీ జెండా

- చిలకలూరిపేట ఎమ్మెల్యే అభ్యర్థి కావటి శివనాగ మనోహర్ నాయుడు
- కేబీరోడ్డులోని 100 మంది ముస్లిం యువకులు వైఎస్సార్ సీపీలోకి చేరిక



పార్టీలో చేరిన ముస్లింలతో ఎమ్మెల్యే అభ్యర్థి కావటి మనోహర్ నాయుడు



పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే కావటి మనోహర్ నాయుడు

చిలకలూరిపేట: ముస్లిం మైనార్టీ వర్గాలకు అండగా నిలిచేది.. వైఎస్సార్ సీపీ ప్రభుత్వమే అని పార్టీ చిలకలూరిపేట ఎమ్మెల్యే అభ్యర్థి కావటి శివనాగ మనోహర్ నాయుడు పేర్కొన్నారు. పట్టణంలోని కేబీ రోడ్‌లోని ఫరీద్ ఆర్క్ వెల్డింగ్ వర్క్స్ యజమాని షేక్ ఫరీద్ ఆధ్వర్యంలో 100 మంది ముస్లిం యువకులు పార్టీలోకి చేరారు. శనివారం ఎమ్మెల్యే అభ్యర్థి కావటి మనోహర్ నాయుడు ఆర్క్ వెల్డింగ్ షాపు వద్దనే యువకులకు పార్టీ కండువాలను కప్పి సాదరంగా స్వాగతించారు. వారితో పాటు ఎంఐఎం పార్టీ పట్టణ అధ్యక్షుడు చాంద్‌బాష కూడా వైఎస్సార్ సీపీలోకి చేరారు. ఆయనకు పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వైఎస్సార్ సీపీ కండువాను కప్పి ఆహ్వానించారు. కావటి మాట్లాడుతూ నవరత్న సంక్షేమ పథకాల ద్వారా ముస్లిం మైనార్టీలకు రూ. 23 వేల కోట్లు, మైనార్టీ విద్య కోసం రూ.25.88 కోట్ల నిధులు అందించినట్లు వెల్లడించారు. అలాగే మైనార్టీ వర్గాలకు కాంపోనెంట్ యాక్ట్‌తో పాటు రాష్ట్రవ్యాప్తంగా ఉర్దూను రెండో అధికారభాషగా అమలు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. రాజకీయ, సామాజిక, ఆర్థిక రంగాల్లో ముస్లిం మైనార్టీల ప్రాతినిధ్యాన్ని గణనీయంగా పెంచినది తమ ప్రభుత్వమేనని గుర్తు చేశారు. ముస్లిం మైనార్టీల జీవన ప్రమాణాల మెరుగుకు ప్రభుత్వ తోడ్పాటు ఎప్పుడు ఉంటుందన్నారు. మరోవైపు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ముస్లింలకు డాక్టర్ వైఎస్సార్ కల్పించిన నాలుగు శాతం రిజర్వేషన్లను రద్దు చేస్తామని ఇప్పటికే బీజేపీ అగ్రనాయకులు ప్రకటించిన విషయం తెలిసిందేనన్నారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ మైనారిటీసెల్ అధ్యక్షులు ఆర్‌కే బాజీ, పట్టణ పార్టీ అధ్యక్షులు తలహాఖాన్, రాష్ట్ర మైనార్టీ విభాగం కార్యదర్శి షేక్ దరియావలి, కౌన్సిలర్ యూసఫ్‌అలీ, పెయింటర్ మున్నా, మౌలా, జీప్ కరిముల్లా, ఎలక్ట్రీషియన్ బాజీ, సలావుద్దీన్ పాల్గొన్నారు.

150 ముదిరాజ్ కుటుంబాలు చేరిక

చిలకలూరిపేట: అధికారదాహంతో పూటకు పార్టీతో అంటకాగుతున్న చంద్రబాబును కల్లబొల్లి మాటల్ని ప్రజలు నమ్మే పరిస్థితి లేదని... అందుకే టీడీపీని వీడి వైఎస్సార్ సీపీలోకి వలసలు కొనసాగుతున్నాయని పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కావటి శివనాగ మనోహర్ నాయుడు చెప్పారు. పట్టణంలోని 13వ వార్డుకు చెందిన ముదిరాజ్ వర్గీయులు 150 కుటుంబాల వారు శనివారం వైఎస్సార్‌సీపీ పార్టీలోకి చేరాయి. పట్టణంలోని బ్యాంక్ కాలనీలో ఉన్న వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కావటి శివనాగ మనోహర్ నాయుడు ముదిరాజుల్లో 'గువ్వల' ఇంటిపేరుగల 150 కుటుంబాల వారికి పార్టీ కండువాలను కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా కావటి మాట్లాడుతూ కేవలం తన పదవీ కాంక్షతో మహా కూటమి అంటూ రాష్ట్ర ప్రజల్ని మరోమారు వంచన చేసేందుకు కుట్రపన్నుతున్నారన్న విషయం ప్రజలు పసిగట్టారన్నారు. వచ్చే ఎన్నికల్లో తమ ఓటుతో కూటమి నేతలకు బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. పార్టీలో చేరిన వారిలో గువ్వల రామచంద్రరావు, గువ్వల మణికంఠ, గువ్వల శ్రీనివాసరావు, వీరరాఘవయ్య, నారాయణ, హరీశ్వర్, రామకృష్ణ, ప్రవీణ్‌చ అంజమ్మ, వెంకాయమ్మ, వెంకటలక్ష్మి, దైవాగ్నీ, రేణుక, లక్ష్మీనాగబిందు, కృష్ణ, త్రిపురసుందరి, నాగేశ్వరరావు, సరోజిని, కొండెబోయిన అంకమ్మరావు, వెంకట్రావు తదితరుల్ని రాష్ట్ర ముదిరాజు కార్పొరేషన్ డైరెక్టర్ కొండెబోయిన అనుషతో కలిసి పార్టీలోకి ఆహ్వానించారు.

వ్యాపారస్తులకు అండగా ఉంటాం



ఎన్నికల ప్రచారంలో కావటి మనోహర్ నాయుడు



చెప్పులు కుట్టే వ్యక్తిని ఆత్మీయంగా పలకరిస్తున్న కావటి మనోహర్ నాయుడు

- ప్రతిపక్ష నేతలా కక్ష సాధింపు చర్యలు ఉండవు
- వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కావటి శివనాగ మనోహర్ నాయుడు

చిలకలూరిపేట: వాణిజ్య రంగ అభివృద్ధి అండగా ఉంటూ.. వ్యాపారస్తులకు పూర్తి సహాయ సహకారాలు అందజేస్తానని వైఎస్సార్‌సీపీ చిలకలూరిపేట ఎమ్మెల్యే అభ్యర్థి కావటి శివనాగ మనోహర్ నాయుడు చెప్పారు. పట్టణంలోని 21వ వార్డులో శనివారం ఉదయం ఆయన ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ ప్రచారంలో వార్డులోని పార్టీ నాయకులు, పలు వ్యాపార ప్రముఖుల భాగస్వాములైయ్యారు. కావటిని సాదరంగా స్వాగతిస్తూ..ఆద్యంతం తోడుగా ఇంటింటి ప్రచారంలో కొనసాగారు. స్థానికంగా ఉన్న సమస్యలు, అక్కడ వైఎస్సార్‌సీపీ 58 నెలల పాలనా కాలంలో జరిగిన అభివృద్ధి, ప్రజలకు చేకూరిన నవరత్న సంక్షేమ పథకాల లబ్ధి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కావటి మనోహర్ నాయుడు మాట్లాడుతూ గత టీడీపీ ప్రభుత్వ పాలనలో పట్టణంలోని వ్యాపారుల్ని అప్పటి మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు దంపతులు తీవ్ర ఇబ్బందులు పెట్టినట్లు తన ముందు గోడు వినిపించుకుంటున్నారని తెలిపారు. ఐదేళ్లపాటు మంత్రి పదవిలో ఉన్న ప్రత్తిపాటి పుల్లారావు వాణిజ్య రంగానికి ఊతమిచ్చి, వారి వ్యాపారాభివృద్ధితో పాటు పట్టణాన్ని నియోజకవర్గ వ్యాపార కేంద్రంగా వృద్ధి చేయాల్సింది పోయి, అధికారులచే, పార్టీ నాయకులతో బెదిరింపులు చేయడం, వ్యాపారాలను దెబ్బతీసి ఆర్థి కంగా నష్టపోయేలా చేయడం దారుణమన్నా రు. ఇందుకు దీపావళి బాణాసంచా వ్యాపారాలే నిలువెత్తు నిదర్శనమన్నారు. కాబట్టే వారంతా వైఎస్సార్‌సీపీ వైపు నిలిచారన్నారు. 21వ వార్డు అతిపెద్ద వార్డు కావడం ఇక్కడ 80 శాతం వ్యాపారాలే ఉండటం గమనించామన్నారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు పఠాన్ తలహాఖాన్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్లు తోట రాజేంద్రప్రసాద్, బొల్లెద్దు చిన్న, ముస్లిం సంచార జాతుల కార్పొరేషన్ చైర్మన్ షేక్ దరియావలి, మార్కెట్ యార్డు డైరెక్టర్ పెరుమాళ్ల వెంకట సత్యనారాయణ, 21వ వార్డు పార్టీ ఇన్‌చార్జి ఆలపాటి రాహుల్ సాయి, పార్టీ పట్టణ మహిళా విభాగం అధ్యక్షురాలు ఆలపాటి పద్మావతి, పార్టీ పట్టణ వాణిజ్య విభాగం అధ్యక్షుడు తులాబందుల మణిదీప్, నాయకులు తాళ్ల అంజిరెడ్డి, కేవీఎస్ కృష్ణుడు పాల్గొన్నారు.

త్వరలో టీడీపీ రహిత రాష్ట్రంగా ఏపీ..!



యడ్లపాడు: ఏపీని వైఎస్సార్‌సీపీ రహితం చేస్తానని చంద్రబాబు.. మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు తమ ఎన్నికల ప్రచారంలో అనడం హాస్యస్పదంగా ఉందని.. నిజానికి ఓటర్లు త్వరలో ఆంధ్రప్రదేశ్‌ను టీడీపీ రహితం చేయడానికి ఎంతో పట్టుదలగా ఉన్నారని వైఎస్సార్‌సీపీ చిలకలూరిపేట ఎమ్మెల్యేఅభ్యర్థి కావటి శివనాగ మనోహర్‌నాయుడు విమర్శించారు. యడ్లపాడు మండలంలోని సంగంగోపాలపురం, బున్నీనగర్, చెంఘీజ్‌ఖాన్‌పేట, సంతపేట, కోట గ్రామాల్లో శనివారం రాత్రి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో డీజేలు, డప్పువాయిద్యాలతో పూలవర్షం కురిపిస్తూ కావటికి ఘనస్వాగతం పలికారు. మహిళలు హారతులిచ్చారు. సంగం, బున్నీనగర్‌లో ఇంటింటి ప్రచారం, తర్వాత పార్టీ శ్రేణులతో కలిసి విజయరథంపై రోడ్‌షో నిర్వహించారు.

పచ్చకండువాలు తీస్తే అభివృద్ధి కనిపిస్తుంది: కావటి

పచ్చకండువాలను తీసేస్తే వైఎస్సార్‌సీపీ ఐదేళ్ల కాలంలో చేసిన అభివృద్ధి కనిపిస్తుందని కావటి అన్నారు. గ్రామ సచివాలయాలు, ఆర్‌బీకేలు, విలేజ్ హెల్త్ క్లీనిక్, నాడు–నేడు ద్వారా పాఠశాలలు, అంగన్‌వాడీలు, హాస్పిటల్స్ రూపురేఖల్ని మార్చేసిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. పేదలందరికీ ఇళ్ల పథకంలో ప్రజల సొంతింటి కలను నెరవేర్చి లక్షల ఆస్తికి అధిపతుల్ని చేసింది వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ కాదా..ఇవన్నీ అభివృద్ధి కిందకు రావా అంటూ ప్రతిపక్ష నేతల్ని ప్రశ్నించారు. కార్యక్రమంలో పార్టీ ఘంటా శంకర్, జేసీఎస్ కన్వీనర్ రాచమంటి చింతరావు, సొసైటీ చైర్మన్ బసెల శివరామకృష్ణ, ఏఎంసీ మాజీ చైర్మన్లు బొల్లెద్దు చిన్న, మద్దిరాల విశ్వనాథం, ఎంపీపీ పి ఝాన్సీసాగర్, సర్పంచ్ మల్లవరపు పోలవతి, వడ్డేపల్లి నరసింహారావు, ఎంపీటీసీ వావిళ్ల పోలేరు, నాయకులు ఆలోకం వెంకట లక్ష్మీనారాయణ, పి సైదులు, రాంబాబు, సీహెచ్ శ్రీనివాసరావు, షేక్ అన్వార్, కాలువ ఆంజనేయులు, కృష్ణ, శ్రీధర్, బసెల కృష్ణమూర్తి, వెంకటేశ్వరరావు, తులువ గోవిందరావు, సీహెచ్ శ్రీనివాసరావు, అంబటి బ్రహ్మం, నరసింహారావు, సీహెచ్ శ్రీనివాసరావు, హరిబాబు, కొక్కెర శ్రీనివాసరావు, మల్లేశ్వరరావు పాల్గొన్నారు.

క్లుప్తంగా

పోలింగ్ కేంద్రాలు పరిశీలించిన డీఎస్పీ



నరసరావుపేట రూరల్: మండలంలోని పలు సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను నరసరావుపేట డీఎస్పీ వీఎస్ఎన్ వర్మ శనివారం పరిశీలించారు. నరసరావుపేట రూరల్ పరిధిలోని జొన్నలగడ్డ, దొండపాడు, పెదరెడ్డిపాలెం, ఇస్సపాలెం గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించి పలు సూచనలు చేశారు. స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకునేలా ఏర్పాట్లు చేయాలని, గ్రామస్తులు కూడా పోలీసు శాఖకు సహకరించాలన్నారు. అవసరమైన చోట బారీకేడ్లు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఆయన వెంట నరసరావుపేట రూరల్ ఎస్సై బాలకృష్ణ, సిబ్బంది ఉన్నారు.

ప్రశాంతంగా పాలిసెట్ ప్రవేశపరీక్ష



నాదెండ్ల: చిలకలూరిపేట పరిసరాల్లో శనివారం ఆరు కేంద్రాల్లో పాలిసెట్ 2024 ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా జరిగింది. ఉదయం 11 గంటల నుండి ఒంటి గంట వరకూ పరీక్ష జరగ్గా విద్యార్థులు 9.45 గంటలకే పరీక్షా కేంద్రంలోని అనుమతించారు. గణపవరం సీఆర్ కళాశాల, శారదా జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల, సెయింట్ ఛార్లెస్, జీఆర్‌జూనియర్‌కళాశాల, మోడరన్ గ్రీన్ వ్యాలీ కేంద్రాల్లో 2,049 విద్యార్థులకు గాను 1732 మంది హాజరయ్యారు. విద్యార్థులను హాల్‌టిక్కెట్లు పరిశీలించి పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించారు. ఒక్క నిమిషం వర్తింపచేస్తూ 11 గంటల తర్వాత పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించలేదు.సెంటర్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎం డేవిడ్‌రాజు, అబ్జర్వర్ మహమ్మద్, పల్నా డు జిల్లా కోఆర్డినేటర్‌గా రమాదేవి, జిల్లా పరిశీలకులుగా ప్రభాకర్ వ్యవహరించారు.

అక్రమ మద్యం కేసులో నిందితుడి అరెస్ట్

నరసరావుపేట టౌన్: అక్రమ మద్యం కేసులో నిందితుడిని అరెస్ట్ చేసి అతని వద్ద నుంచి 12 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో సీఐ నయనతార శనివారం తెలిపారు. ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని జూపల్లి సెంటర్ వద్ద తనిఖీలు నిర్వహించి అక్రమంగా మద్యం కలిగి ఉన్న జయరాంను అరెస్ట్ చేశామన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి నిందితుడిని కోర్టులో హాజరు పరిచినట్లు సీఐ తెలిపారు.

నాటుసారా స్థావరంపై దాడులు...

నకరికల్లు మండలం చేజర్ల తండాలో నాటుసారా తయారు చేస్తున్నారన్నా సమాచారం మేరకు శనివారం దాడులు నిర్వహించామని సీఐ నయనతార తెలిపారు. సంఘటనా స్థలంలో 600 లీటర్ల బెల్లం ఊటను గుర్తించి ధ్వంసం చేశామన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి నిందితుల కోసం గాలిస్తున్నట్లు సీఐ తెలిపారు.

తొమ్మిది మంది జూదరుల అరెస్టు

నాదెండ్ల: చందవరం గ్రామ రెవిన్యూ పరిధిలోని పొలాల్లో కోతముక్క ఆడుతున్నారన్న సమాచారంతో పోలీసులు దాడి చేసి తొమ్మిది మంది పేకాటరాయుళ్ళను అరెస్టు చేశారు. ఎస్సై జె బలరామ్‌రెడ్డి తెలిపిన వివరాల మేరకు చందవరం పొలాల్లోని కోళ్ళఫారం వద్ద కోతముక్క ఆడుతున్నారని వచ్చిన సమాచారంతో సిబ్బందితో కలిసి దాడి చేసినట్లు తెలిపారు. తొమ్మిది మంది జూదరులను అరెస్టు చేసి వారి వద్ద నుండి రూ.25610లు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

వైఎస్సార్ సీపీలోకి 15 బీసీ కుటుంబాలు



ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరిన బీసీ కుటుంబాలు

నరసరావుపేటరూరల్: మండలంలోని యల్లమంద గ్రామానికి చెందిన 15 బీసీ కుటుంబాలు శనివారం వైఎస్సార్‌సీపీలో చేరాయి. ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి వీరికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో తమ్మిశెట్టి కొండలు, తమ్మిశెట్టి అనిల్, షేక్ శేషులు, జి.వీరాంజనేయులు, జి.శ్రీను, సతీష్ తదితరులు ఉన్నారు. బీసీలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపడుతున్న కార్యక్రమాలకు ఆకర్షితులై వైఎస్సార్ సీపీలో చేరుతున్నట్టు వారు తెలిపారు. కార్యక్రమంలో చల్లా వెంకటేశ్వర్లు, చల్లా సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

పేటలో వైఎస్సార్ సీపీకే మెజార్టీ ఖాయం

- అరండల్‌పేట మోర్‌సెంటర్ ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గోపిరెడ్డి
- టీ కొట్లు, టిఫిన్ బండ్లు, షాపుల వద్ద ప్రజలతో మమేకమైన ఎమ్మెల్యే



అరండల్‌పేట మోర్‌సెంటర్‌లో ప్రజలతో సమావేశమైన ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గోపిరెడ్డి

నరసరావుపేట: వచ్చే ఎన్నికల్లో నియోజకవర్గంలోని గ్రామాలతో పాటు పట్టణంలో కూడా వైఎస్సార్‌సీపీ పార్లమెంటు, అసెంబ్లీ అభ్యర్థులమైన డాక్టర్ అనీల్‌కుమార్‌యాదవ్‌తో పాటు తనకు మెజార్టీ ఖాయమని, దమ్ము, ధైర్యం ఉంటే టీడీపీ నాయకులు తన సవాల్‌ను స్వీకరించాలని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం ఉదయం పట్టణంలోని అరండల్‌పేటలోని మోర్‌సెంటర్, స్టేషన్‌రోడ్లలో పర్యటించారు. టీషాపులు, టిఫిన్‌బండ్లు, ఫ్యాన్సీ, దుస్తులషాపుల వద్దనున్న పట్టణ ప్రజలను కలుసుకొని తనకు మద్దతు తెలియచేయాలని కోరారు. టీ, టిఫిన్ బండ్ల వద్ద తానే స్వయంగా టీ, దోసెలను తయారు చేశారు. తనకు కన్పించిన వారందరిని పలుకరిస్తూ ముందుకు సాగారు. అదే సమయంలో సెంటర్‌లో ఎదురైన బీజేపీ నాయకుడు రంగిశెట్టి రామకృష్ణ, టీడీపీ, జనసేన నాయకులు కొవ్వూరి బాబు, షేక్ ఆద్రూఫ్‌లతో ముచ్చటించారు. ఓ వ్యక్తి తన ఆరోగ్య పరిస్థితిని చూడమంటూ డాక్టరైన గోపిరెడ్డికి తాను తీయించుకున్న ఎక్స్‌రేను చూపించగా దానిని పరిశీలించి వైద్యం చెప్పారు. 26వ వార్డు నాయకుడు, టైలర్ షేక్ మాబుకు చెందిన టైలరింగ్‌షాపుకు వెళ్లి తానే స్వయంగా మెషీన్‌పై టైలరింగ్ చేశారు. ఈసందర్భంగా మీడియాతో మాట్లాడుతూ ప్రతి టీస్టాల్, టిఫిన్ బండ్లవద్దనున్న ప్రజలను అడిగి వారి మనోభావాలను తెలుసుకున్నానన్నారు. వారందరూ చాలా సంతోషంగా ఉన్నారన్నారు.

మళ్లీ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం రావటం ఖాయమని, గుడ్‌మార్నింగ్ నరసరావుపేట, డయల్‌యువర్ కమిషనర్ లాంటి కార్యక్రమాలను ఐదేళ్లపాటు నిర్వహిస్తామన్నారు. వైఎస్సార్‌సీపీ మానిఫెస్టోపై ప్రజలకు అచంచల విశ్వాసం ఉందన్నారు. చంద్రబాబు ప్రకటించే మానిఫెస్టోపై ప్రజలకు నమ్మకం లేదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వైఎస్సార్‌సీపీ బలంగా ఉందని, అన్నీ సర్వేలు ఇదేవిషయం చెబుతున్నాయన్నారు. నరసరావుపేటలో నిర్వహించిన నామినేషన్ కార్యక్రమంతోనే తమ విజయం ఖాయమైందన్నారు. ప్రచారంలో డాక్టర్లు, నాయకులు పాల్గొంటున్నారన్నారు. అన్నీ గ్రామాల్లో ఏకాభిప్రాయంతో తమ పార్టీ నాయకులు ఉన్నారన్నారు. పట్టణంలోని టీకొట్లు వద్ద తమకు మెజార్టీ వస్తుందని టీడీపీ నాయకులు దుష్ప్రచారం చేస్తున్నారని, వారందరికీ చాలెంజ్ విసురుతున్నానన్నారు. తప్పకుండా వైఎస్సార్‌సీపీకి మెజార్టీ రావటం ఖాయమని పేర్కొన్నారు. గ్రామాల్లో పరిస్థితి చూసి టీడీపీ నాయకుడు కాడి కిందవేశాడన్నారు.

రెండు మండలాల్లో తప్పకుండా మెజార్టీ తమకే వస్తుందని, టౌన్‌లో సైతం అదే పరిస్థితి ఉందన్నారు. దీనిపై రెండో మాటకు అవకాశంలేదని, తాను హ్యాట్రిక్ విజయం సాధిస్తామన్నారు. టీడీపీ ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు ఇండియన్ ఎక్స్‌ప్రెస్‌లో మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ పరిస్థితి బాగుందని ఒప్పుకున్నాడన్నారు. అరవిందబాబు మతిస్థిమితం కోల్పోయి తానే ఎమ్మెల్యేగా ప్రచారం చేసుకుంటున్నాడన్నారు.

ప్రతివార్డులో తాము చేస్తున్న ప్రచారంతో మెజార్టీ ఖాయమని స్పష్టమైందన్నారు. పల్నాడు జిల్లా అర్బన్ డెవలప్మెంట్ అథార్టీ చైర్మన్ మిట్టపల్లి రమేష్, జిల్లా రైస్‌మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షులు ఊరభాస్కరరావు, మాజీ కౌన్సిలర్లు వేలూరి సుబ్బారెడ్డి, చల్లా శ్రీనివాసరావు, మాగులూరి రమణారెడ్డి, కారుమంచి మీరావలి, షేక్ మస్తాన్‌వలి, నాయకులు వి.సాంబశివరావు, కొత్తూరి కిషోర్‌బాబు, చీతిరాల గురుపెద్దన్న, కురుగుంట్ల శ్రీనివాసరెడ్డి, హాలీవుడ్ రఘు, బాదుగున్నల శ్రీను, బత్తుల వెంకటేష్, రిటైర్డు అధ్యాపకులు వై.రాజారెడ్డి, కేసరి కోటిరెడ్డి, నిడమానూరి సురేంద్ర, అంబటి వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

● మందులు వాడాలి



ఎన్నికల పర్యటనకు వచ్చిన నరసరావుపేట వైఎస్సార్‌సీపీ అసెంబ్లీ అభ్యర్థి డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డికి అరండల్‌పేటలోని మోర్‌సెంటర్, స్టేషన్‌రోడ్డులో స్థానికుడొకరు తన అనారోగ్యం గురించి ప్రస్తావించారు. అంతే నాడిపట్టుకుని చూసి ఎక్సరే దిగివా ఈమధ్యన అంటూ ప్రశ్నించారు. ఓ... దిగానంటూ దాన్ని పట్టుకువచ్చి చూపించడంతో.. దీనికి సంబంధించి ఈ మందులు వాడితే వ్యాధి నయమవుతుందని సూచించి ముందుకు సాగారు.

–నరసరావుపేట

● ఆ'కుట్టు'కునేలా..!



పనికి తగ్గ ఆదాయం వస్తోందా? పిల్లలు ఏం చదువుతున్నారు? ఆరోగ్యం ఎలా ఉంది.. అంటూ అరండల్‌పేట మోర్‌సెంటర్‌లోని ఓ టైలరింగ్ షాపులోతానే స్వయంగా మెషీన్ కుడుతూ యజమానిపై ప్రశ్నల వర్షం కురిపించారు ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గోపిరెడ్డి. తామంతా అండగా ఉంటామంటూ భుజం తట్టి అభయమిచ్చి ముందుకు సాగారు.

● ఏం 'టీ' విశేషాలు!



స్థానిక అరండల్‌పేట మోర్‌సెంటర్‌లోని టీషాపు యజమాని వివరాలను అడిగి తెలుసుకున్నారు ఎమ్మెల్యే గోపిరెడ్డి. రోజుకు ఎంత ఆదాయం వస్తుంది.. ఖర్చులు పోను ఎంత ఆదాయం వస్తుందీ అంటూ వివరాలు అడిగి తెలుసుకున్నారు. తానే స్వయంగా టీ కాచి అందర్నీ ఆకట్టుకున్నారు.

● మనసు 'దోసె'



ఎన్నికల పర్యటనలో తనకు కనిపించిన ఓ అల్పాహార వాహనం వద్దకు వెళ్లి తానే స్వయంగా దోసె వేసి అందర్నీ ఆశ్చర్యపరిచారు డాక్టర్ గోపిరెడ్డి. ప్రభుత్వ పథకాలు ఎలా అందాయి? కుటుంబ వివరాలు వంటి వివరాలను ఆయన అడిగి తెలుసుకున్నారు.

సంక్షేమ పాలనకు మద్దతుగా నిలవండి

- ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి
- రావిపాడులో ఎన్నికల ప్రచారం



రావిపాడు ఎస్సీ కాలనీలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి



అవ్వ వివరాలు అడిగి తెలుసుకుంటున్న డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి

నరసరావుపేట రూరల్: ప్రజలను మరోసారి మోసం చేసేందుకు చంద్రబాబు కూటమి పేరుతో వస్తున్నారని, ఇటువంటి వారు ఇచ్చే హామీలను నమ్మి మోస పోవద్దని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలిపారు. మండలంలోని రావిపాడు ఇందిర ప్రియదర్శని కాలనీ, వెంగళరెడ్డి కాలనీలో శుక్రవారం రాత్రి ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మహిళలు హారతులు పట్టి ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు. కాలనీలోని చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. గత 58 నెలలుగా నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి పనులు, గ్రామంలో నిర్వహించిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి మాట్లాడుతూ గత ఎన్నికల్లో చెప్పిన విధంగా నవరత్నాలను అమలుచేసిన ఘనత సీఎం జగన్‌కు దక్కుతుందన్నారు. రాష్ట్రంలోని ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందాయన్నారు. సంక్షేమ ఫలాలు అందుకున్న కుటుంబాలు సీఎం జగన్‌కు మద్దతుగా నిలవాలని కోరారు. విశ్వసనీయతకు మారుపేరుగా నిలిచిన జగనన్నను మరోసారి సీఎంగా ఎన్నుకుంటే మరో ఐదేళ్లు రామరాజ్యం అందిస్తారని తెలిపారు. అలివికాని హామీలతో అధికారంలోకి వచ్చేందుకు చంద్రబాబు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. 2014 ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో ఒకటి కూడా నేరవేర్చకుండా చంద్రబాబు ప్రజలను మోసం చేశాడని గుర్తుచేశారు. ఈ ఎన్నికల్లో అదే విధంగా మోసపూరిత హామీలతో అధికారంలోకి రావాలని చూస్తున్నారని తెలిపారు. ప్రజలు ఆలోచించి మోసగాళ్లకు బుద్ధి చెప్పి విశ్వసనీయతకు పట్టం కట్టాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మీ బిడ్డగా ఆశీర్వదించండి

- ఈ ప్రాంతానికి మంచి చేస్తా
- పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు ఇచ్చిన ఘనత జగన్‌దే
- ప్రైవేటు స్కూల్స్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలల రూపు రేఖలు మారాయి
- టీడీపీకి ఎంపీ అభ్యర్థులు లేక తమ పార్టీ నుంచి వలస అభ్యర్థికి టికెట్టు ఇవ్వడం సమంజసమా?



ప్రచారంలో మాట్లాడుతున్న ఎంపీ అభ్యర్థి అనిల్‌కుమార్ యాదవ్, పక్కన ఎమ్మెల్యే బ్రహ్మనాయుడు

బొల్లాపల్లి : ఈ ప్రాంతానికి మంచి చేయాలని ఉద్దేశంతో జగనన్న నన్ను పంపించారని, మంచి మనసుతో మనస్ఫూర్తిగా ఆశీర్వదించండి మీ బిడ్డగా ఒక్కసారి దీవించండని వైఎస్సార్ సీపీ ఎంపీ అభ్యర్థి పి.అనిల్‌కుమార్‌యాదవ్ అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో సార్వత్రిక ఎన్నికలను పురస్కరించుకొని ప్రచార యాత్ర శనివారం నిర్వహించారు. తొలుత నెహ్రూనగర్‌తండా నుంచి ప్రచార కార్యక్రమం ప్రారంభించి కనుమలచెరువు, మూడు తూముల తండా, ఘాటితండా, సోమ్లవాగుతండా, ఎనిమీద తండా, పలుకూరు తండా, రామాపురం, పలుకూరు తదితర గ్రామాల్లో ప్రచారయాత్ర జోరుగా సాగింది. ఆయా గ్రామాల్లో మహిళలు హారతులు అద్దారు. జేజేలు పలుకుతూ బ్రహ్మరథం పట్టారు. అనంతరం ప్రజలనుద్దేశించి ఎంపీ అభ్యర్థి మాట్లాడుతూ నెల్లూరు నుంచి బీసీ బిడ్డగా ఈ ప్రాంతంలో పోటీ చేస్తున్నాను, గెలిపించే బాధ్యత మీదే అని అన్నారు. గతంలో నెల్లూరు వాసులు నరసరావుపేట లోక్‌సభ నుంచి ఇరువురు పోటీ చేసి గెలుపొందారని, మరోసారి నాకు అవకాశం ఇవ్వండని అభ్యర్థించారు. ఈ ప్రాంతంలో ఆది నుంచి ఉన్న తాగునీటి సమస్య పరిష్కారం చూపుతున్నామన్నారు. వరికపూడిశెల ఎత్తిపోతల పథకం నిర్మాణంతో బొల్లాపల్లి మండలంలో 30వేల ఎకరాల సాగునీరు అందడంతో పాటు తాగునీరు లభించేవిధంగా నిర్మాణం పూర్తి చేస్తామన్నారు. ఈ ప్రభుత్వ హయాంలో పేదల బిడ్డల బాగోగులకు జగనన్న నాడు–నేడులో పాఠశాలలు తీర్చిదిద్దడంతో పేదల బిడ్డల చదువు ఆంగ్లమీడియంలో సాగేవిధంగా అమలు చేశారని గుర్తు చేశారు. 2014లో ఆ ప్రభుత్వ హయాంలో మీరేమి లబ్ధి పొందారో మీకు తెలుసు, 2019 జగనన్న ప్రభుత్వంలో పార్టీలకతీతంగా పథకాలు అందించారన్నారు. తెలుగుదేశం పార్టీ నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న జీవీ ఆంజనేయులు తప్పుడు ప్రచారం మానుకోవాలన్నారు. వైఎస్సార్ సీపీ నుంచి వలస తీసుకొని మీ పార్టీలో ఎంపీ సీటు ఇవ్వచ్చు, అదే నెల్లూరు నుంచి బీసీ బిడ్డగా ఈ ప్రాంతంలో పోటీ చేయడం తప్పా, అదే మాదిరి చిత్తూరుకు చెందిన లోకేష్ మంగళగిరిలో పోటీ చేయవచ్చా, అదే నేనొక బీసీ బిడ్డగా నరసరావుపేట పార్లమెంటులో పోటీ చేయకూడదా,ఇదెక్కడి న్యాయమండి మీకొక న్యాయం, మాకొక న్యాయమా అని ప్రశ్నించారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో నియోజకవర్గానికి బొల్లా బ్రహ్మనాయుడుకు, పార్లమెంటు అభ్యర్థిగా పి.అనిల్‌కుమార్‌యాదవ్‌కు ఓటు వేసి గెలిపించాలన్నారు.

వైఎస్సార్ సీపీ మేనిఫెస్టోతో ప్రజలందరికీ మేలు

- పార్టీని మరోసారి అధికారంలోకి తీసుకురండి
- పిలుపు ఇచ్చిన బీసీ సంఘాల నాయకులు



సమావేశంలో బోయిన సుబ్బారావు

నరసరావుపేట: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి శనివారం ప్రకటించిన నవరత్నాలు ప్లస్ మేనిఫెస్టో వల్ల ప్రజలందరికీ ఉపయోగకరంగా ఉంటుందని బీసీ నాయకులు పేర్కొన్నారు. యాదవ సామాజిక సంఘ నాయకులు బోయిన సుబ్బారావు ఆధ్వర్యంలో బీసీ నాయకులు సమావేశం నిర్వహించారు. మేనిఫెస్టో చాలా అద్భుతంగా ఉందని, దీని వల్ల పేదప్రజలు అందరికీ ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఆరేళ్ల నుంచి 60 ఏళ్ల వయస్సు గల వారందరికోసం ఈ మేనిఫెస్టో రూపొందించబడిందని, ప్రతి కుటుంబంలో ఈ నవరత్నాలు ద్వారా అందరూ లబ్ధి చేకూరుతుందన్నారు. కాబట్టి మరొకసారి వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి తీసుకొచ్చేందుకు అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా బీసీ వెల్ఫేర్ జేఏసీ ప్రధాన కార్యదర్శి బొందిలి శ్రీనివాస్ సింగ్, గాడిలి సాంబశివరావు, డి.కాశింపిరా, డాక్టర్ బి.జోగేశ్వరబాబు, బొందిలి సీతారామసింగ్, రావూరి కోటేశ్వరరావు పాల్గొన్నారు.

మరోసారి జగనన్న ముఖ్యమంత్రి కావటం ఖాయం

బంగారు, వెండి వర్తకుల అసోసియేషన్ కార్యదర్శి కాపులపల్లి ఆదిరెడ్డి



పట్టణంలోని పాతూరులో ప్రచారంలో పాల్గొన్న బంగారు, వెండి వర్తకులు

నరసరావుపేట: జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో విజయం సాధించి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి కావటం ఖాయమని దిబంగారు, వెండి వర్తకుల అసోసియేషన్ కార్యదర్శి కాపులపల్లి ఆదిరెడ్డి పేర్కొన్నారు. శనివారం సాయంత్రం పట్టణంలోని పాతూరు శ్రీ పట్టాభిరామస్వామి దేవాలయం పరిసరాల్లో వర్తకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వ్యాపారులు మాట్లాడుతూ సీఎం జగన్ ప్రకటించిన మానిఫెస్టో వాస్తవాలకు అనుకూలంగా ఉందని, మనకున్న బడ్జెట్‌లో చేయతగిన హామీలను మాత్రమే ఇచ్చారన్నారు. తప్పుడు వాగ్దానాలు చేసి ప్రజలను మోసం చేసే పని సీఎం చేయలేదన్నారు. ప్రజల నుంచి వస్తున్న స్పందన చూస్తుంటే తప్పకుండా మళ్లీ వైఎస్సార్ సీపీదే విజయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో పెనుగొండ ప్రతాప్, కరుణాకర రెడ్డి, కంజుల భాస్కరరెడ్డి, దేవరపల్లి అంకిరెడ్డి, వ్యాపారులు పాల్గొన్నారు.

జొన్నలగడ్డ చెరువుకు నూతనశోభ

- రూ.11 లక్షలతో మరమ్మతులు
- పూడికతీత, పిచ్చిమొక్కల తొలగింపు



పటిష్టపరిచిన చెరువు కట్టలు

నరసరావుపేట రూరల్: మండలంలోని జొన్నలగడ్డ రక్షిత మంచినీటి చెరువు నూతన శోభను సంతరించుకుంది. గత కొన్ని దశాబ్దాలుగా నిరుపయోగంగా ఉన్న చెరువుకు మరమ్మతులను యంత్రాంగం పూర్తి చేసింది. పూడిక తీయడంతో పాటు పిచ్చిమొక్కలను తొలగించారు. చెరువు కట్టలను గ్రావెల్‌తో పటిష్టపరిచారు. మార్నింగ్ వాకింగ్ చేసే వారికి కూడా ఉపయోగపడే విధంగా కట్టలను సిద్ధం చేశారు. ఫిల్టర్ బెడ్‌లను ఇసుకతో నింపారు. మరమ్మతులకు గురైన మోటర్లను వినియోగంలోకి తీసుకువచ్చారు.



మోటర్లతో నీటిని తరలించే ఇన్‌టెక్ వెల్ రూమ్

దాదాపు నాలుగు ఎకరాల విస్తీర్ణంలోని చెరువును ప్రస్తుతం సాగర్‌నీటితో నింపుతున్నారు. దాదాపు చెరువు సామర్థ్యం మేరకు నీటితో నిండి కళకళలాడుతుంది. వేసవిలో కూడా గ్రామంలో రెండు పూటల నీటిని సరఫరాచేసే విధంగా చర్యలు తీసుకుంటున్నారు. మండల పరిషత్ గ్రాంట్‌తో పా టు, పంచాయితీ నిధులు దాదాపు రూ.11 లక్షల వ్యయంతో మరమ్మతు పూర్తిచేశారు. గ్రామ సర్పంచ్ కుందా చిన్నా, మాజీ సర్పంచ్ దొండెటి అప్పిరెడ్డి ఆధ్వర్యంలో పనులు నిర్వహించారు.

భూగర్భ జలాలు తగ్గి నీటి కోసం అవస్థలు పడుతున్న సమయంలో తాగునీటిని ఉదయం, సాయంత్రం పుష్కలంగా అందించడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తంచేస్తున్నారు.



ఫిల్టర్ బెడ్‌లు